క్లుప్తంగా

పిల్లలకు వ్యాయామం చేయిస్తేనే ఫలితం

ధర్పల్లి : పిల్లలకు ప్రతిరోజు ఇంటి వద్ద వ్యాయామాలు చేస్తే ఫలితం ఉంటుందని ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ధర్పల్లి మండల కేంద్రంలోని భవిత సెంటర్లో తెలంగాణ సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మురళి తదితరులున్నారు.

నిత్యావసర సరుకుల కోసం సంతకాల సేకరణ



సిరికొండ : రేషన్ దుకాణాల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులను సరఫరా చేయాలనే డిమాండ్‌తో పీవోడబ్ల్యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో హుస్సేన్‌నగర్‌లో సోమవారం సంతకాల సేకరణ చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కేజీలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు కేజీల చొప్పున సన్న బియ్యంను పేదలకు ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ డివిజన్ అధ్యక్షురాలు రమ, కార్యదర్శి పుష్పలత, పీవైఎల్ నాయకులు అనీస్, సురేశ్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయిలో గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

ఇందల్వాయి : గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి విద్యార్థుల భర్తీకి ఇందల్వాయి మండలంలోని తిర్మన్‌పల్లిలో నూతనంగా నిర్మించిన గిరిజన బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాలలో 23వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ బీ.శ్రీలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు చేరుకునే మార్గంలో ఉన్న ఇందల్వాయి రైల్వేగేటు పరీక్ష తేదీన మరమత్తుల నిమిత్తం మూసి ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రహించాలన్నారు. పరీక్ష కేంద్రానికి నిజామాబాద్ నుంచి వచ్చే విద్యార్థులు డిచ్‌పల్లి-కమలాపూర్-రాంపూర్ మార్గంలో, కామారెడ్డి నుండి వచ్చే విద్యార్థులు గన్నారం-నల్లవెల్లి-వెంగల్‌పాడ్ మీదుగా తిర్మన్‌పల్లికి చేరుకోవచ్చాని తెలిపారు. వివరాలకు 83339 25399లో సంప్రదించాలని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత



ధర్పల్లి : మండలంలోని రామడుగు గ్రామంలో మూడు రోజుల క్రితం మామిడి చెట్టుపై నుండి జారిపడి మృతి చెందిన నాయుడు బుచ్చన్న కుటుంబ సభ్యులను ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి బాధిత కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. తన వంతుగా రూ.15 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

సమస్యలు పరిష్కరించండి

నిజామాబాద్ అర్బన్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సమస్యల్ని పరిష్కరించాలని సోమవారం ఏఐఎస్ఎఫ్ సంఘం బాధ్యులు గ్రంథాలయ సెక్రెటరీ బుగ్గరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు ప్రకటించడంతో నిరుద్యోగ అభ్యర్థులు గ్రంథాలయాలకు వస్తున్నారని, కాని వారికి సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు శిరీష పాల్గొన్నారు.

26నుంచి వివేక్ వర్ధిని శిక్షణ

నిజామాబాద్ సిటీ : రామకృష్ణ సేవా సమితి నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 26నుంచి వివేక్ వర్ధిని 2023 వేసవి శిక్షణా తరగతులు జరుగుతాయని సేవా సమితి అధ్యక్షుడు సి సాయిప్రసాద్ తెలిపారు. నగరంలోని గంగాస్థాన్-2(గూపన్‌పల్లి)రామకృష్ణ ధ్యాన మందిరంలో ప్రారంభమయ్యే వేసవి శిక్షణ తరగతులలో సంగీతం(శ్రీలేఖ), తెలుగు భాషా మాధుర్యం, సంస్కృతి, దేశభక్తి ప్రబోధం, జనరల్ ఇంగ్లీష్, పెయింటింగ్, క్రాఫ్ట్ చేతిరాత నైపుణ్యం, యోగా పిల్లల్లో ఉత్సాహం, శక్తివంతులుగా చేయుటకు, లైఫ్ స్కిల్ డవలప్‌మెంట్‌లపై శిక్షణ తరగతులు జరుగుతాయని, అడ్మిషన్లు పొందడానికి రామకృష్ణ ధాన్య మందిరం లేదా, ద్వారకానగర్ సమితిలో పేర్లు నమోదు చేసుకోవాలని సాయిప్రసాద్ తెలిపారు. వివరాలకు 73821 64928, 63025 41145 నంబర్లను సంప్రదించాలన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

పెర్కిట్(ఆర్మూర్) : ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ఉన్న విశాఖ అపార్ట్‌మెంట్‌లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ప్రకాశ్, ప్రసన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు

- దళారులను నమ్మి మోసపోవద్దని సూచన
- ప్రారంభోత్సవంలో ప్రజాప్రతినిధులు



ఇందల్వాయి మండలంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ మోహన్

ఇందల్వాయి: రైతులకు ఇబ్బందులు కలగకుండా సహకార సంఘాల ఆధ్వర్యంలో వేగంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తామని డీసీఎంఎస్ చైర్మన్ మోహన్ తెలిపారు. నల్లవెల్లి సహకార సంఘం ప రిధిలోని నల్లవెల్లి, సిర్నాపల్లి, స్టేషన్ తండా, గౌరా రం, గుట్టకింది తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలని సోమవారం ప్రారంభించారు.

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ రూరల్ మండలం మాధవనగర్ సొసైటీ పరిధిలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. మాధవనగర్‌లో కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ దాసరి నాగేశ్వర్‌రావు, కార్పొరేటర్ ప్రమోద్‌లు ప్రారంభించగా, కేశాపూర్‌లో సర్పంచ్ మల్లె వనిత సుభాష్, సొసైటీ చైర్మన్ నాగేశ్వర్‌రావు ప్రారంభించారు.

సిరికొండ : మండల కేంద్రంతో పాటు రావుట్ల, తూంపల్లి, గడ్కోల్, హుస్సేన్‌నగర్ తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జెడ్పీటీసీ మాన్‌సింగ్ నాయక్ సోమవారం ప్రారంభించారు.

డిచ్‌పల్లి : డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి సొసైటీ చైర్మన్ కొసరాజు రామకృష్ణ సూచించారు. సోమవారం ప్రారంభించారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్, అర్గుల్ ప్రాథమిక సహకార సంఘాల పరిధిలోని గ్రామాల్లో సోమవారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కొలిప్యాక్, కలిగోట్, చింతలూర్‌లో సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్, పడకల్, జక్రాన్‌పల్లి, అర్గుల్, కేశ్‌పల్లి గ్రామాల్లో ఎంపీపీ కుంచాల విమల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

మోపాల్ (నిజామాబాద్ రూరల్) : మండలంలోని మోపాల్, బాడ్సి సొసైటీల పరిధిలో కంజర్, కులాస్‌పూర్, బాడ్సి, ముదక్ పల్లి, మోపాల్, కాస్ బాగ్ తాండతో పాటు బోర్గాం(పి) సొసైటీ పరిధిలోని తాడెం, బోర్గాం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ లతా కన్నీరాం ప్రారంభించారు.

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ముత్తకుంటా సొసైటీ పరిధి మల్కాపూర్(ఎం)లో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ బానోత్ అనుషా ప్రేమ్‌నాయక్, సొసైటీ చైర్మన్ పైసా స్వామిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హరిచంద్, సొసైటీ డైరెక్టర్లు, సీఈవో నంబ్రుబాదీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ధర్పల్లి : మండలంలోని రామడుగు, ధర్పల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ సారిక హనుమంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.



ధర్పల్లిలో ఎంపీపీ సారిక హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో..



కేశాపూర్‌లో..



సిరికొండలో..



మోపాల్‌లో..



ధర్మారం(బి)లో..



కొలిప్యాక్‌లో..



మల్కాపూర్‌లో..

ఘనంగా ఎమ్మెల్యే బిగాల బర్త్‌డే



కేక్ కట్ చేస్తున్న మెప్మా రిసోర్స్‌పర్సన్లు



సారంగపూర్ ఆలయంలో పుప్పాల రవి ప్రత్యేక పూజలు

నిజామాబాద్‌నాగారం : అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా బర్త్‌డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. మేయర్ దండునీతూకిరన్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు. నుడా డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో వినాయక్‌నగర్‌లోని అనాథ దివ్యాంగులకు అన్నదానం చేశారు. గోల్‌హనుమన్ ఆలయంలో మేయర్, ఆలయ చైర్మన్ నీలగిరిరాజు ఆధ్వర్యంలో పూజలు, అన్నదానం చేశారు. టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, విద్యార్థి జేఏసీ కన్వీ నర్ పుప్పాల రవి ఆధ్వర్యంలో సారంగపూర్ హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. మెప్మా రిసోర్స్ పర్సన్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి స్వర్ణలత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కేక్ కట్ చేశారు.



దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం చేస్తున్న నుడా డైరెక్టర్ రాజేంద్రప్రసాద్

కంటివెలుగు ప్రారంభం



మోపాల్ (నిజామాబాద్ రూరల్): మండలంలోని సింగంపల్లిలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచి కోల గంగాధర్ ఎంపీటీసీ రమేశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ శిబిరం వారం రోజులపాటు కొనసాగుతోందని తెలిపారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు, అంగన్ వాడీలు, ఆశాలు, వీడీసీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిర్నాపల్లిలో..

ఇందల్వాయి : సిర్నాపల్లిలో సోమవారం నుంచి కంటివెలుగు కార్యక్రమం ప్రారంభించినట్లు ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, సర్పంచ్ తేలు విజయ్ తెలిపారు. గ్రామంలో 18ఏళ్ల పైబడిన వారు రెండు వేల మంది ఉన్నారని 15 రోజుల్లో వారందరికి పూర్తిస్థాయిలో కంటి పరీక్షలు చేసి అవసరమైన మందులు, కళ్లద్దాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అశ్విని శ్రీనివాస్,ఉప సర్పంచ్ నవీన్‌గౌడ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



నిజామాబాద్‌నాగారం : మల్కాపూర్(ఎ), లక్ష్మాపూర్(ఎ) గ్రామాల నిరుపేద కుటుంబాలకు ఊరి శివారులో ఉన్న అసైన్డ్ భూమి పేదలకు ఇవ్వాలని బీఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మల్కాపూర్ నుంచి పాదయాత్ర చేస్తూ వారు కలెక్టరేట్‌కు వచ్చారు. జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు పల్లికొండ నరసయ్య మాట్లాడుతూ 80 ఎకరాల భూమిని ప్రభుత్వ పెద్దల సాయం కోసం కొందరు ప్రైవేట్ వ్యక్తులు కబ్జాచేసి ప్రైవేట్ గోదాములు కట్టుకున్నారన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వైద్యబోధనలో టెక్నాలజీని వినియోగించాలి



నిజామాబాద్ సిటీ : వైద్యబోధనలో నూతన విధానాలు, నాయకత్వ లక్షణాలు ఎలా పెంపొందించాలి అనే అంశంపై మానసిక వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ విశాల్ ఆకుల ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా 119 దేశాలు సభ్యత్వం కలిగి ఉన్న వరల్డ్ సైకియాట్రిక్ అసోసియేషన్ మహాసభలు ఈ ఏడాది కోల్‌కత్తాలో ఈనెల 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరిగాయి. ప్రపంచ సైకియాట్రిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభలకు నిజామాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ విశాల్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశాల్ ఆకుల మాట్లాడుతూ నేటి వైద్య విద్యార్థులు అధునాతన విజ్ఞానాన్ని పెంచుకోవడానికి చాలా మంచి అవకాశాలు, టెక్నాలజీ దోహదం చేస్తుందన్నారు.

విద్యార్థులకు అభినందన

నిజామాబాద్‌అర్బన్ : ఈఅభ్యాస ఒలింపిక్ అకడమిక్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒలింపియడ్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో విజ్ఞాన్ పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చడంతో వీరికి అవార్డులు లభించాయి. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. దీంతో సోమవారం డీఈవో దుర్గాప్రసాద్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయసింహ పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితరెడ్డి పాల్గొని శివాలయంలో పూజలు చేశారు.

టీఎన్జీవో ఆధ్వర్యంలో అంబలి వితరణ



టీఎన్జీవో ఆధ్వర్యంలో ఉచిత అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, అడిషనల్ కలెక్టర్

నిజామాబాద్ నాగారం : జిల్లా నలుమూలాల నుంచి కలెక్టరేట్ వచ్చే ఫిర్యాదుదారుల కోసం ప్రత్యేకంగా చలివేంద్రంతో పాటు ఉచిత అంబలి వితరణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ ఆవరణలో టీఎన్జీవో, జేఏసీ చైర్మన్ అలుక కిషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం, ఉచిత అంబలి వితరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే టీఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం, అంబలి కేంద్రం ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడుతున్న టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యవర్గ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్, సహా అధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, సలహాదారులు ఆకుల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పురుషోత్తం, జాఫర్ హుస్సేన్, అతిక్, పోల శ్రీనివాస్, సత్యం, జాకీర్ హుస్సేన్, వసుమతి దేవి, గీతారెడ్డి, ఉమా కిరణ్, ప్రజలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న డిచ్‌పల్లి ఎంపీపీ గద్దె భూమన్న

డిచ్‌పల్లి : ఆడపిల్లలకు 18 ఏళ్లు నిండకముందే బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటారని డిచ్‌పల్లి ఎంపీపీ గద్దె భూమన్న హెచ్చరించారు. సోమవారం డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల బాలల సంరక్షణ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పర్చబడిన విభిన్న వ్యవస్థల పనితీరును పర్యవేక్షించడం కమిటీ సభ్యుల బాధ్యత అని అన్నారు. అలాగే పిల్లలు బడిబయట ఉండటకుండా స్కూల్‌కు వెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మైనర్ బాలలను ఎవరూ పనిలో పెట్టుకోవద్దని అలా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. డీసీపీవో సౌందర్య మాట్లాడుతూ పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చైల్డ్ లేబర్, చైల్డ్ ట్రాఫికింగ్ సమస్యలుంటే 1098కి ఫోన్‌చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీఎస్ గోపిబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంతోష్, డీసీపీయూ జమ్రు, చైల్డ్ లైన్ 1098 ప్రతినిధి బీకేసింగ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు బుజ్జి, సరిత, స్వర్ణలత, పోలీస్, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఈడీ పరీక్షలు వాయిదా వేయాలి



తెయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ విద్యావర్ధినికి వినతిపత్రం అందజేస్తున్న ఖైసర్

తెయూ(డిచ్‌పల్లి) : తెయూ పరిధిలో ఈ నెల 20, 21 న జరుగనున్న బీఈడీ పరీక్షలను వాయిదా వేయాలని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఖైసర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తెయూ ఇంచార్జీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.విద్యావర్ధిని ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకుని ఓయూలో ఈ నెల 27 నుంచి పరీక్షల షెడ్యూల్ నిర్ణయించారని తెలిపారు. నెలవంక (చందమామ) కన్పించడంపై రంజాన్ పండుగ ఈ నెల 22 లేదా 23న జరుపుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇతర జిల్లాల నుంచి వచ్చి తెయూ పరిధిలో చదువుకుంటున్న ముస్లిం విద్యార్థులు ఈ నెల 20, 21న బీఈడీ పరీక్షలు రాసి పండుగకు వారి వారి ఇళ్లకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటారని ఖైసర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 20, 21న జరగాల్సిన పరీక్షలను ఈనెల 27, 28కు వాయిదా వేయాలని కోరారు. వీసీ ప్రొఫెసర్ రవీందర్‌తో మాట్లాడి పరీక్షల వాయిదా విషయమై తగిన నిర్ణయం తీసుకుంటామని ఇంచార్జీ రిజిస్ట్రార్ హామీ ఇచ్చారు.

కలెక్టరేట్‌లో పులిహోర పంపిణీ



నిజామాబాద్ నాగారం : సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఫిర్యాదుదారులకు పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి సోమవారం పులిహోర పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు సీహెచ్ దేవిదాస్, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,600	వెండి (కిలో)	75,400
22 క్యారెట్స్	55,870	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	క్యాప్సికం	40	60
బెండకాయ	30	50	గాజరుగడ్డ	15	30
బీరకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	20	40	దోసకాయ	15	30
చిక్కుడుకాయ	60	80	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	20	40
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	20	40			- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్-1- రుద్రుడు -(తెలుగు)-10.20
దసరా-(తెలుగు)- 1.25,7.35
విడుదల-పార్ట్-1-(తెలుగు)-4.30,10.35
స్క్రీన్-2- విడుదల-పార్ట్1-10.30
బలగం-1.35
రావణాసుర-4.15
రుద్రుడు-7.25
దసరా-10.25
స్క్రీన్-3- రావణాసుర- 10.40
శాకుంతలం - 1.40,7.20,10.15
బలగం-4.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- విడుదల-పార్ట్-1-1.05,4.10
శాకుంతలం-3డీ- 7.15,10.20
స్క్రీన్-2 - రుద్రుడు-12.35,7.00
దసరా -3.45,10.10
స్క్రీన్-3- విడుదల -పార్ట్-1 - 12.15
3.20, 6.25,9.30
స్క్రీన్-4- రావణాసుర -12.30,3.35,
6.40,9.45

దేవి - రావణాసుర
నటరాజ్ - రుద్రుడు
లలితామహల్ - దసరా
విజయ్ - శాకుంతలం

సంక్షిప్తం


పార్క్ స్థలాన్ని కాపాడాలి

నిజామాబాద్ నాగారం : నగరంలోని ఎన్‌జీవోఎస్ కాలనీలో పార్కు స్థలాన్ని కబ్జా చేసి రేకుల షెడ్ వేసుకున్న మున్సిపల్ రిటైర్డ్ టీపీవో గుజరాతి రాజేశ్వర్‌పై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు సోమవారం మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించారు. నగరంలోని సర్వేనంబర్లు 69/పి, 70/పి, 72/పి లో పార్కు స్థలాన్ని సదరు రిటైర్డు అధికారి అక్రమంగా కబ్జా చేశాడన్నారు. అధికారులు స్పందించి వెంటనే షెడ్డు తొలగించి పార్కును అభివృద్ధి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు వేణు, సుదర్శన్‌రెడ్డి, సూర్య ప్రకాష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తంచంద్, విజయ లక్ష్మీ, దివాకర్‌రెడ్డి, రమణయ్య, ప్రవీణ్‌కుమార్, ప్రభాకర్, సురేష్‌రెడ్డి, హేమలత, సుధరాణి, శారద, సంజీవ్‌రెడ్డి, సుధాకర్‌రావు, గంగారెడ్డి, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

నోటీసులు అందజేత

మున్సిపల్ పార్కు కబ్జాపై 'సాక్షి'లో కథనాలు వెలువడిన విషయం విదితమే.. అయితే పార్కు స్థలం కబ్జాకు చుట్టుపక్కల ఉన్న రెండు వెంచర్లకు సంబంధించి ఇంటి యాజమానులకు మున్సిపల్ అధికారులు రెండు రోజుల క్రిత నోటీసులిచ్చారు. ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్లు వారం రోజుల్లో ఇవ్వాలన్నారు. తదనంతరం పూర్తిగా పరిశీలన చేస్తామని తెలిపారు. అక్రమంగా కబ్జా చేసినట్లు తెలిస్తే చర్యలు ఉంటాయన్నారు.

టీఎన్జీవో ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



నిజామాబాద్‌నాగారం : టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కులమతాలకు సమరస్యానికీ ప్రతీక అని జెడ్పీచైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం టీఎన్జీవోస్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును టీఎన్జీవో జిల్లా కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేశారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం



నిజామాబాద్ నాగారం : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బాధితుడు ఆనంద్ చారీ కుటుంబానికి శ్రీ లక్ష్మీ చేయూత సేవాసమితి ఆధ్వర్యంలో రూ. 10వేల ఆర్థిక సాయం అందించారు. జీడిమెట్లలో నివాసముంటూ సికింద్రాబాద్‌లో వెండిపనులు చేసుకునే ఆనంద్‌చారి ఒకరోజు రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో మెదడుకు బలమైన గాయం కాగా ప్రస్తుతం మంచానికే పరిమితమయ్యారు. ఆర్థిక సాయం చేసిన వారిలో సంస్థప్రధాన కార్యదర్శి అలువాల లక్ష్మణ్, కోశాధికారి చిలుముల భూషణ్ చారి, కార్య నిర్వాహక సభ్యుడు శ్యామ్ కుమార్‌పాల్గొన్నారు.